రోడ్డుకు మరమ్మతులు

ఏన్కూరు, అక్టోబర్ 30(విజయం న్యూస్): మండల పరిధిలోని రాయమాదారం గ్రామ సమీపంలోని రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించారు. ఈ రోడ్డుకు ఒకచోట పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ విషయం పత్రికల్లో ప్రచురిత మయ్యాయి. దీంతో స్పందించిన అధికారులు సూర్యతండా-రాయమాదారం రోడ్డుకు శాశ్వత మరమ్మతులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. అయితే రోడ్డుకు పెద్ద గుంత పడి ప్రమాదకరంగా మారినచోట తక్షణ మరమ్మత్తులు చేశారు. ఆ గ్రామ సర్పంచ్ ముక్తి లక్ష్మీనారాయణ దగ్గరుండి ఆ గుంతను పూడ్చి వేయించారు.

ఘనంగా కొమరం భీమ్‌కు నివాళులు

ఏన్కూరు, అక్టోబర్ 30(విజయం న్యూస్): మండల ఆదివాసి సంఘాల కొమరం భీం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కొమరం భీమ్ కు ఘనంగా నివాళు లర్పించారు. కొమరం భీమ్ జయంతి, వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా ఏన్కూరులోని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొమరం భీమ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు కోరారు. టీ కార్యక్రమంలో ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తెల్లం నరసింహారావు దొర, సర్పంచులు వర్సా రాంబాబు, ముక్తి లక్ష్మీనారాయణ, వర్సా మల్లేష్, పూసం సుధీర్, వాసం శ్రీకాంత్, నరసింహారావు, వర్సా నాగరాజు, వినోద్, చందు, రామ్మూర్తి, లక్ష్మయ్య, కృష్ణారావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

దశదిన కర్మకు హాజరైన
ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి అక్టోబర్30 (విజయం న్యూస్): సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన తెరాస పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి వెంకటయ్య తల్లి చెరుకూరి లచ్చమ్మ దశదిన కర్మకు ఆదివారం వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరై చిత్ర పటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి

శ్రీనివాసరావు, సొసైటీ ఛైర్మన్ దుగ్గినెని శ్రీనివాసరావు, మండల రైతు బంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, సాయిని తిరుపతయ్య గుడిపూడి నరసయ్య, ఇమ్మడి తిరుపతిరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ఎంపీటీసీ పాండ్య నాయక్, సర్పంచ్ లు మాలోత్ కిషోర్,అది నారాయణ, కారేపల్లి సంత ఛైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, కో ఆప్షన్ ఎండీ హనీఫ్, మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాంకిషోర్ నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి నాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజీద్ పాషా, మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, శాఖాధాన ఛైర్మన్ షేక్ సఫి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తిప్పరపు నాగేంద్ర బాబు, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ వీరన్న(చక్రం), జాల సాంబ, తెలంగాణా ఉద్యమకారుడు జూపల్లి రాము, యువజన నాయకులు కంటగాని కమలాకర్, బండ కమలాకర్, మర్రి నాగేశ్వరరావు, మూడు శ్రీను, వరికల్లు వీరభద్రం, మల్లేష్, కార్యాలయం ఇంఛార్జి తోగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి
- పలువురి సంతాపం ...

మణుగూరు అక్టోబర్ 30 (విజయం న్యూస్): శనివారం వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలోని నెక్కొండ - ఎలుగూరు సమీపంలో ప్రయాణిస్తున్న కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన మణుగూరు పివి కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్(35) మృతి పట్ల పలువురు ముస్లిం మత పెద్దలు సింగరేణి ముస్లిం ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కార్మిక సంఘాల నాయకులు రెహమాన్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు రెహమాన్ కు భార్య ఇద్దరు చిన్న చిన్న పిల్లలని ఎలాంటి జీవనాధారం లేని ఆ కుటుంబాన్ని ప్రభుత్వమే

ఫైల్ ఫొటో..

మృతి చెందిన ఫోటో

ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనల అనంతరం పీవీ కాలనీ ఖబరస్తాన్ లో అంత్యక్రియలు నిర్వహించారు పెద్ద ఎత్తున ముస్లిం మత పెద్దలు యువకులు, బంధుమిత్రులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మణుగూరులో ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తూనే ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటునే కనిపించిన వారందరిని చిరునవ్వుతో పలకరిస్తూ అందరితో ఎంతో స్నేహభావంగా ఉండే అబ్దుల్ రెహమాన్ మృతి అందరిని కలచి వేసింది కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కబ'డ్డీ' ఛాంపియన్ 'నల్గొండ'

రన్నర్‌గా నిలిచిన రంగారెడ్డి

- పురుషుల, మహిళల రెండు విభాగాల్లోనూ నల్గొండ, రంగారెడ్డి లదే మొదటి, ద్వితీయ స్థానాలు
- విజయవంతంగా ముగిసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కబడ్డీ ఛాంపియన్ షిప్ ట్రోఫీ
- పురుష, మహిళా జట్ల విజేతలకు ట్రోఫీతో పాటు రూ.లక్ష నగదు బహుమతి
- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కోలాట నృత్యం, బాణసంచా వెలుగుల మధ్య వేదిక పైకి శీనన్నకు ఘన స్వాగతం
- ముగింపు కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు హాజరు
- యువజన విభాగం భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పొంగులేటికి ఘన సన్మానం

ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్ 30(విజయంన్యూస్): మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాల్లో భాగంగా పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కబడ్డీ ఛాంపియన్ షిప్ ట్రోఫి ఆదివారం విజయవంతం గా ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోరులో పురుషుల విభాగంలో రంగారెడ్డి జట్టు పై నల్గొండ జట్టు విజేతగా నిలిచింది. మహిళల విభాగంలో కూడా రంగారెడ్డి జట్టుపై నల్గొండ జట్టు విజేతగా నిలిచింది. విజేతలుగా నిలిచిన పురుషుల విభాగం నల్గొండ జట్టుకు, మహిళా విభాగం నల్గొండ జట్టుకు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఛాంపియన్ షిప్ ట్రోఫితో పాటు రూ. లక్ష నగదు ను మొదటి బహుమతిగా అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన పురుషుల రంగారెడ్డి జట్టు కు, మహిళల రంగారెడ్డి జట్టు కు రూ. 75 వేల చొప్పున నగదు బహుమతులుగా అందజేశారు. ఇరు విభాగాల్లోనూ నల్గొండ, రంగారెడ్డి జట్లు మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలవడం విశేషం.

తర్వాత స్థానాల్లో నిలిచిన ఆరుగురికి కూడా...

మొదటి రెండు స్థానాల్లో కాకుండా తర్వాత ఆరు స్థానాల్లో నిలిచిన పురుషుల, మహిళల జట్లకు కూడా నగదు బహుతులను అంద జేశారు. తృతీయ స్థానం రూ.50వేలు, నాల్గవ స్థానం రూ. 40 వేలు, ఐదవ స్థానం రూ. 30వేలు, ఆరవ స్థానం రూ. 20వేలు, ఏడవ స్థానం రూ. 15వేలు, ఎనిమిదవ స్థానం లో నిలిచిన ఇరు విభాగాల జట్లకు రూ.10వేలను నగదు బహమతులుగా అంద జేశారు. అదేవిధంగా వ్యక్తిగత ప్రతిభతో ఆటలో రాణించిన ఉత్తమ రైడర్, ఉత్తమ డిఫెండర్లుకు సైతం నగదు బహుమతులను అందజేశారు.

పొంగులేటికి ఘన స్వాగతం...

పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొంగు లేటికి నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. కోలాట నృత్యం, బాణాసంచా వెలుగుల మధ్య పూలు చల్లుతూ శీనన్నను వేదిక పైకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన పురుషుల, మహిళల ఫైనల్ పోటీలను శీనన్న కబడ్డీ ఆడి ప్రారంభించారు.

అట్టహాసంగా ముగింపు...

మూడు రోజుల పాటు ఉత్కంఠ భరితంగా సాగిన కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమాన్ని నిర్వాహకులు అట్టహాసంగా ముగించారు. పోటీల సందర్భంగా నిర్వహించిన కళా,సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. బాణాసంచాల వెలుగుల మధ్య ముగింపు వేడుక ఘనంగా సాగింది.

ముఖ్య అతిథులు వీరే...

పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. జగదీశ్వర్ యాదవ్, డివైఎస్ వో పరంధామిరెడ్డి , కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జారే ఆది నారాయణ, లేళ్ల వెంకట్ రెడ్డి, ఏసీపీ ప్రసన్న కుమార్, సీఐ లు చంటి శ్రీధర్, అంజలి, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి, పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, మద్దినేని బేబి స్వర్ణకుమారి , మట్టా దయానంద్, పిడమర్తి రవి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఆకుల మూర్తి, చావా శివరామకృష్ణ, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకని జైపాల్, వైరా నియోజక వర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస రావు, ఎంపీపీ లు సామినేని హరి ప్రసాద్, గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, చావా నారాయణ , గుర్రం తిరుమల రావు, సామినేని వెంకటయ్య, పోటీల ఆర్గనైజర్ కటికల క్రిస్టోఫర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగం ఆధ్వర్యంలో పొంగులేటికి ఘనసన్మానం...

తమ అభిమాన నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి యువజన విభాగం ఘన సన్మానం నిర్వహించింది. యువజన విభాగం నాయకులు భీమనాథుల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో పొంగులేటిని సత్కరించారు. తలపాగ, తల్వారు అందజేసి తమ అభిమానన్ని చాటుకున్నారు. వీరితో పాటు ఇంకా అనేక మంది నాయకులు , అభిమానులు పొంగులేటి ని ఘనంగా సత్కరించారు.

పోటెత్తిన 'జనం'...

చాలా కాలం తరువాత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఖమ్మం జిల్లా కేంద్రంలో జరగడంతో ఖమ్మం నగరంలోని క్రీడాభిమానులతో పాటు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది పోటీలను వీక్షించేందుకు హాజరైయ్యారు. అంచనాకు మించి జనం రావడంతో పటేల్ స్టేడియం జనసంద్రంతో కిక్కిరిసింది. పోటీల మూడు రోజులు కూడా ప్రజల నుంచి విశేష ఆదరణ కనిపించింది.

వైరా ప్రభుత్వ గుట్టను పరిశీలించిన సిపిఐ బృందం

- వైరాలో ప్రభుత్వ గుట్టను కాపాడాలి
- ప్రభుత్వ గూట్ట రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి

వైరా అక్టోబర్ 30 (విజయం న్యూస్): ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో ఉన్న ప్రభుత్వ గుట్ట ఆక్రమణకు అవుతుందని ఆ గుట్టను కాపాడాలంటూ సిపిఐ నాయకులు బృందం ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో ఐదో వార్డు లో ఉన్న గుట్టను సందర్శించి ఆక్రమిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ వైరా నియోజకవర్గం నాయకురాలు బాణోత్ విజయ బాయ్ మాట్లాడుతూ ప్రభుత్వ గుట్టను ఆక్రమించి తప్పుడు ధూపత్రాలతో రిజిస్ట్రేషన్ చేయిం చుకున్నారని ఒక రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో ఉన్న భూమిమి కంటే ఎక్కువ భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ఆమె ప్రశ్నిం చారు. అప్పటి మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన వెంకటస్వామి 277.5 గజాల ఉన్న భూమిని 709.5 గజాలుగా మున్సిపాలిటీ పరిధిలో ముటేషన్ ఇచ్చి ఆ ప్రభుత్వ గుట్టకు రిజిస్ట్రేషన్ చేయడానికి కారకుడు అయ్యాడని ఆయన పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన ప్రభుత్వ అధికారులే ఆక్రమాదారులకు అండగా నిలుస్తున్నారని అలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్ ను కలిసి గుట్ట ఆక్రమణ జరిగిన తీరును వివరించి వినతి పత్రం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా 98 సర్వే నంబర్ లో ఉన్న ప్రభుత్వ గుట్టను కాపాడి రెవెన్యూ అధికారులు వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని గుట్టను రిజిస్ట్రేషన్ చేయించిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయిందని ఎవరికి వారే అందిన కాడికి భూములను దోచు కుంటున్నారని అన్నారు. అదేవిధంగా వైరా మున్సిపాలిటీలో ప్రభుత్వ గుట్ట ఆక్రమణకు కారకులు ఎవరైనా వదిలిపెట్ట కుండా వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నో సంవత్సరాల

నుండి ఉన్న ప్రభుత్వ గుట్టాను ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ఆయన ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలో తప్పుడు దృవీకరణ పత్రాలతో గుట్టను రిజిస్ట్రేషన్ చేసినారని ఆ రిజిస్ట్రేషన్ కు అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి కారణమని ఆయన అన్నారు. ఎందుకంటే వెంకటస్వామి డాక్యుమెంట్ లో ఉన్న భూమి కంటే ఎక్కువ ఉన్న భూమి కి మున్సిపాలిటీ నుంచి ముటేషన్ ఇచ్చి ప్రభుత్వ గుట్టను రిజి స్ట్రేషన్ చేయడానికి ప్రథమ కారకుడు అని ఆయన ఆరోపించారు.

అదేవిధంగా మరోపక్క గుట్టను 18 లక్షల రూపాయలకు ఓ మహిళకు విక్రయించారని ,అదేవిధంగా మరో వ్యాపారస్తుడు తన ఇంటి పక్కన ఉన్న గుట్టను పెగలగొట్టి ఆక్రమణ చేశాడని పగలగొట్టిన రాల్లు గుట్టుగ భయటకి తరలించారు, ఇలా ప్రతి ఒక్కరు గుట్ట చుట్టూ ఉన్న భూమిని ఆక్రమించుకుంటూ పోతే ప్రభుత్వ భూములు ఎక్కడ మిగులుతాయని ఆయన ప్రశ్నిం చారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో వైరాలోని ప్రభుత్వ గుట్టను కాపాడాలని గుట్టల హద్దులు ఏర్పాటు చేయాలని తప్పుడు రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోలో మిట్టపల్లి రాఘవ రావు,భండారు పల్లి ముత్తయ్య,గారపాటి అశోక్,కొండ రామకృష్ణ, తిరుమలయ్య, దోబ్బల క్రిష్ణాయ్య,మాచర్ల నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

పిడమర్తి రవి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

- మాదిగలకు 12% శాతం రిజర్వేషన్ సాధన...
- మాదిగ జేఏసీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం..
- మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు...

మణుగూరు/ అశ్వాపురం అక్టోబర్, 30 (విజయం న్యూస్): మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు-మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ నాయుకుడు డా.పిడమర్తి రవి రేపు సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పర్యటనను మాదిగ జేఏసీ నాయ కులు, కార్యకర్తలు,విజయవంతం చేయాలని



మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిడమర్తి రవి జిల్లా కేంద్రంలో మాదిగ జేఏసీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని, మాదిగలకు 12% రిజ ర్వేషన్లు, ఛలో-ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రం లో ఎస్సీల సమగ్ర సర్వే పలు అంశాలతో పాటు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తెలియజేస్తారని తెలిపారు.

కావునా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి పిడమర్తి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

నేడు సీసీ రోడ్లను ప్రారంభించనున్న
ఎమ్మెల్యే రాములు నాయక్

కారేపల్లి అక్టోబర్30 (విజయం న్యూస్): సింగరేణి మండలంలో సోమవారం వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ కారేపల్లి, చీమలవారి గూడెం, గేట్ కారేపల్లి, కొత్త కమలాపురం, పాత కమలా పురం, గ్రామాల్లో సీసీ రోడ్ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమలకు హాజరవుతారని, కావున మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న లు తెలిపారు.

తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్స్, సిబ్బంది యూనియన్ ఎన్నిక

బూర్గంపహాడ్, అక్టోబర్ 30(విజయం న్యూస్): బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో తెలంగాణ గ్రామ పంచాయతీ కారోబార్స్, పంచా యతీ సిబ్బంది యూనియన్ ముఖ్య సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా ఏనుగుల వెంకన్న, రెడ్డి మల్ల బిక్షంను, జిల్లా అధ్యక్షులుగా మేక వెంకట నరసయ్యను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా

నల్లమోతుల పూర్ణచంద్రరావును, జిల్లా ఉపాధ్యక్షులుగా పుట్టి రాజేష్, ఇట్టబోయిన శ్రీకాంత్, చుక్క కృష్ణ ప్రసాద్లను, జిల్లా సంయుక్త కార్యదర్శిగా నల్లబోతు అనిల్, పెంకి దారుగా, శైల లక్ష్మణరావులను, జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాటి రామారావు, ఎలాబోయిన నరసింహారావు లను, కోశా ధికారిగా దక్కా నరసింహారావు, కొవ్వారపు రామకృష్ణ లను ఎన్నుకు న్నారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులైన కోట మద్ది రామకృష్ణ, జమ్మి సాయిరాం, ఆవులూరి రాంబాబు, సుంకర కృష్ణ ప్రసాద్, చెన్నారావు, శ్రీను,కృష్ణ, విజయ భాస్కర్, చైతన్యలు తదితరులు పాల్గొన్నారు.

వైరా రూరల్ సోషల్ మీడియా
అధ్యక్షుడిగా సింగవరపు నరేష్

వైరా అక్టోబర్ 30 (విజయం న్యూస్): వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో శాసనసభ్యులు లావుడియా రాముల నాయక్ చేతుల మీదుగా వైరా రూరల్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా సింగవరపు నరేష్ నియామక పత్రాన్ని అందజేసినారు ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం వైరా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

బాణాల వెంకటేశ్వరరావు జిల్లా కోఆప్షన్ సభ్యులు లాల్ మొహమ్మద్ వైరా టౌన్ అధ్యక్షులు ధర్నా శేఖర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు బీబా చేపల సొసైటీ చైర్మన్ షేక్ రహీం మోటపోతుల సురేష్ వాసు గారు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో కబ'డీ'

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర స్థాయి కబడ్డి చాంఫియన్ షిప్ టోర్నమెంట్ అద్భుతంగా జరిగింది.. మూడు రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ కు రాష్ట్ర స్థాయిలోని సుమారు 15 జిల్లాల నుంచి కబడ్డి క్రీడాకారులు హాజరైయ్యారు.. పురుషులు, మహిళల విభాగంలో జరిగిన ఈ కబడ్డి పోటీల్లో ఓవరాల్ చాంఫియన్ గా నల్గొండ జిల్లా నిలిచింది. రెండవ స్థానంలో రంగారెడ్డి నిలిచింది.. ఈ కబడ్డి పోటీలను తిలకించేందుకు వేలాధి మంది తరలిరాగా అభిమానుల పూలవర్షంలో పొంగులేటి తడిసిముద్దైయ్యారు.

తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

మణుగూరు అక్టోబర్ 30 (విజయం న్యూస్): ఆదివాసులకు రాజ్యాధికారం కావాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని అన్ని ఆదివాసి సంఘాలను సంఘటితం చేసి పోరాటం కొనసాగించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ పిలుపునిచ్చింది. 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రెండు రాష్ట్రాలను ఐక్యత చేస్తూ ఆదివాసీలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమించుటకు నవంబర్ 15న బిర్సా ముండా 147వ జయంతి సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ 8వ రాష్ట్ర మహాసభలను ములుగు జిల్లాలోని శ్రీ సమ్మక్క సారక్క మేడారం కేంద్రంలో నిర్వహిస్తున్నామని అన్ని జిల్లాల నుండి జిల్లా డివిజన్ మండలాలు మరియు విద్యార్థి ఉద్యోగ సంఘాలు మేధావులు మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది, ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా వట్టం ఉపేందర్, ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ ఆదివాసి ఏక్త పరిషత్ జాతీయ కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్ గేడం, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య ఈసం నారాయణ కేయూ వరంగల్, సోంది వీరయ్య గోండ్వానా సంక్షేమ పరిషత్ జాతీయ కన్వీనర్, చందా లింగయ్య దొర ఆదివాసి పొలిటికల్ జేఏసీ చైర్మన్, దాట్ల నాగేశ్వరరావు ఏఎస్పీ జాతీయ అధ్యక్షుడు, వట్టం నారాయణ దొర మాజీ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొంటారని మణుగూరు తుడుం దెబ్బ నాయకులు వరసా శ్రీనివాస్, సైదులు, వూకే వీరయ్య,లు ఒక ప్రకటనలో తెలిపిపారు.

గుర్రం విశిష్ట వర్ధంతిని పురస్కరించుకొని సేవ కార్యక్రమాలు

విశిష్ట ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం
గొల్లపూడి వృద్ధాశ్రమనికీ మైక్ సెట్ విస్తరణ

వైరా అక్టోబర్ 30 (విజయం న్యూస్): నిరుపేదవృద్ధులకు, విద్యార్థులకు సహాయం చేయడానికి ఎల్లవేళలా సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని జీవి మాల్ నిర్వాహకులు గుర్రం శ్రీనివాసరావు, సీతా కుమారి తెలిపినారు గుర్రం విశిష్ట వర్ధంతిని పురస్కరించుకొని విశిష్ట ఫౌండేషన్ ద్వారా 15000 రూపాయలు విలువ చేసే వివిధ కార్యక్రమాలను చేయటంలో భాగంగా వైరా మండలంలోని పుణ్యవిశిష్ట ఫౌండేషన్ ద్వారా 15000 రూపాయలు విలువ పురం గ్రామానికి చెందిన తండ్రి లేని విద్యార్థిని కాలసాని కీర్తి కి సిరిపురం ఉన్నత పాఠశాలకు వెళ్లటానికి పడుతున్న ఇబ్బం దులు తాటిపూడి ఉపాధ్యాయులు పెను గొండ ఉపేంద్రరావు ద్వారా విషయాన్ని తెలుసుకొని 6000 విలువచేసే సైకిల్ను బహుకరించిన అనంతరం గొల్లపూడి వృద్ధాశ్రమంలో నిర్వాహకుల కోరిక మేరకు వారికి అవసరమైన 6000 విలువచేసే మైక్ సెట్తో పాటుగా వృద్ధులకు అవసరమైన మఫ్లర్స్ అందించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసరావు సీతా కుమారి లీలా లాస్య పెనుగొండ ఉపేంద్ర రావు ముదిగొండ హరిబాబు ఆశ్రమ నిర్వాహకులు సిహెచ్ నరసింహారావు మహిళలు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొనినారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికీ వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

సిండికేట్‌కే సీఐ మద్దతు..!

- విచ్చలవిడిగా బెల్టు దందా...!
- క్వార్టర్‌కు 40 రూపాయలు అదనం..
- బెల్ట్ దుకాణాలను ప్రోత్సహిస్తున్న మద్యం "సిండికేట్"..
- అర్ధరాత్రి వరకు అమ్మకాలు...
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు...
- జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించాలి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఈ నియోజకవర్గంలో బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, బయ్యారం, పినపాక, కరకగూడెం, గుండాల, ఆళ్లపల్లి, మండలాల్లో మద్యం బెల్టు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా లిక్కర్ వ్యాపారులు విచ్చలవిడిగా కోనసాగిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ప్రతి మండలంలో లిక్కర్ వ్యాపారులు "సిండికేట్"గా ఏర్పడి బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తూ ఏజెన్సీ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. వైన్ షాపుల్లో ప్రధాన బ్రాండ్లు అమ్మకుండా బెల్ట్ షాపులకు తరలిస్తూ బెల్ట్ దుకాణాల్లో క్వార్టర్‌కు 40 నుంచి 50 రూపాయల వరకు ముక్కుపిండి మరి వసూలు చేస్తూ మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఈ తతంగం అంతా ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసినా, పట్టించుకున్న పాపాన పోవడం లేదని నియోజకవర్గ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ లిక్కర్ వ్యాపారుల మద్యం "సిండికేట్" దందాపై "విజయం పత్రిక" అందిస్తున్న ప్రత్యేక కథనం...

పార్ట్ 2

మణుగూరు అక్టోబర్ 30 (విజయం న్యూస్): పినపాక నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రతి గల్లీకి 3 నుంచి 5 బెల్టు దుకాణాలు ఉన్నా యంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అసలు వైన్స్ దుకాణాలు సమయపాలన పేరుతో విక్రయాలు పూర్తిగా తగ్గించారు. బెల్టు దుకాణాల్లో విక్రయాలు బాగా పెరిగి పోయాయి ప్రతి మండలంలో మద్యం సిండికేట్ చక్రం తిప్పుతుందని.. అసలు మద్యం దుకాణాలను ఆలస్యంగా తీయడం మధ్యాహ్నం భోజనం టైం అయింది అంటూ.. మూసివేయడం సాయంకాలం త్వరగా మూసేస్తూ బెల్ట్ షాపులకు ప్రాధాన్యతను పెంచుతున్నారు. దీంతో మద్యం ప్రియులు అధిక శాతం బెల్ట్ షాపుల్లోనే కొనుగోలు చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. బెల్టు దుకాణాల్లో క్వార్టర్కు 40 నుంచి 50 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నప్పటికీ మందుబాబులు కొనుగోలు చేసుకోవడం తప్పట్లేదు ఈ తతంగం అంతా "సిండికేట్" కనుసన్నల్లోనే జరుగుతుందన్న విమర్శలు నియోజకవర్గ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. అదనంగా డబ్బు గడించేందుకు సిండికేట్ బెల్ట్ షాపులను ప్రోత్సహించడంతో బెల్టు దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. మద్యంప్రియుల జేబులకు చిల్లులు పడుతున్న.. వారు గగ్గోలు పెడుతున్న.. పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఈ అధిక ధరల అక్రమ వ్యాపారాన్ని అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని నియోజకవర్గ ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇక బెల్ట్ దుకాణాల విషయాలకు వస్తే గుడి బడి జనావాస ప్రాంతాలు ఇలా ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. అర్ధరాత్రి వరకు అమ్మకాలు కోనసాగి గిస్తుండడంతో కొన్ని సందర్భాల్లో ఘర్షణలు గొడవలు కూడా జరుగుతున్నాయి. ఈ గొడవలు చుట్టుపక్క ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్న ఇలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు అనేక సందర్భాల్లో ఎక్సైజ్ శాఖ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసిన వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోకుండా మద్యం "సిండికేట్" వారే చక్రం తిప్పుతున్నారున్న ఆరోపణలు ఉన్నాయి ఎంఆర్పి ధరలకు మంగళం పాడుతు బెల్ట్ షాపుల పేరుతో అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ సిండికేట్ వారు కోట్లాది రూపాయలు అర్జిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడంతో వారి వెనుకున్న ఆంతర్యం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బెల్టు దందా మూలంగా మద్యం అమ్మకాలు కోట్లాది రూపాయలు అదనంగా చెల్లించుకోవాల్సి వస్తున్న బెల్ట్ విక్రయాల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్న పట్టించుకోని ఎక్సైజ్ అధికారులపై జిల్లాఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులైనా దృష్టి సారించి అడ్డగోలుగా వెలిసిన బెల్ట్ దుకాణాలపై చర్యలు చేపట్టి ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయిస్తున్న సిండికేట్ బెల్ట్ దుకాణాలపై చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఔదార్యాన్ని చాటుకున్న ఎంపీపీ మాలోత్ శకుంతల

రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిండు గర్భిణీని ఆస్పత్రికి తరలింపు.

కారేపల్లి అక్టోబర్30 (విజయం న్యూస్): సింగరేణి మండలంలోని ఆదివారం వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ పర్యటనకి హాజరై, తిరిగి భాగ్యనగర్ తండా మీదుగా ఇల్లందు వెళ్తున్న క్రమంలో భాగ్యనగర్ తండా పవర్ సబ్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై R& B డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన మోరీలు క్రిందికి కృంగిపోయి గుంటలు ఏర్పడంతో, ఇల్లందు వెళ్తున్న నిండు గర్భిణీ అకస్మాత్తుగా ఆ గుంటలో పడిపోయి గాయాలతో అపస్మారక స్థితిలో వెళ్ళిపోయింది. సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల గమనించి వెంటనే గాయాలతో ఉన్న మహిళను తన సొంత వాహనంలో ఇల్లందు ఆసుపత్రికి తరలించి ఔదార్యన్నీ చాటుకున్న ఎంపీపీని స్థానికులు ప్రశంసించారు. దీనిపై ఎంపీపీ వెంటనే R&B అధికారులతో మాట్లాడి తక్షణమే రోడ్డును మరమ్మతులు చేయాలని ఆదేశించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ మెగా క్యాంప్ ఏర్పాటు

బూర్గంపహాడ్,అక్టోబర్ 30(విజయం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన భద్రా వారి ఆధ్వర్యంలో స్థానిక మండలం ముసలిమడుగు గ్రామ పంచాయతీలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిసి యూనిట్ హెడ్ సిద్ధార్థ్ మొహంతి హాజరయ్యారు.ఈ సందర్భంగా సిద్ధార్థ్ మొహంతి మాట్లాడుతూ ముసలి మడుగు గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోటరి అధ్యక్షులు టి సూర్య భాస్కర రావు మాట్లాడుతూ

రోటరి తరుపున స్థానిక గ్రామ పంచాయతి పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులను తెలియజేసారు. అనంతరం రోటరి కార్యదర్శి విజయ్ కుమార్, డా.నిఖిల్,డాక్టర్. సింధూ మెడికల్ క్యాంపుకు విచ్చేసిన ప్రజలను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో దాదాపుగా 300 మంది ప్రజలు ముసలమడుగు,పరిసర ప్రాంతాలకు సంబంధించినవారు వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ కురసం వెంకట రమణ,రోటరీ పూర్వ కార్యదర్శి షేక్ భాషా, గిరిష్, దుర్గా ప్రసాద్, సత్యనారయణ, సుధాకర రెడ్డి, సునీల్ రెడ్డి, యోసోబు,మురళి, దిలిప్,రొట్రాక్టర్స్ నంతియా,వెన్సస్,ఖాదర్ వలి, విద్య వాణి,ఐటిసి మెడికల్ సిబ్బంది,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన కాంట్రాక్టు కార్మికులు....

మణుగూరు రూరల్ అక్టోబర్ 30 (విజయం న్యూస్): సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా పరిధిలోని సత్తుపల్లి సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు 16 మంది గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నా సర్ పాషా, సత్తుపల్లి ఏరియా బాధ్యులు జి శేఖర్ సమక్షంలో ఐ ఎఫ్ టి యు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ లో ఆదివారం నాడు చేరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యత్వం తీసుకున్న రైల్వే కాంటాక్ట్ కార్మికులు మాట్లాడుతూ సింగరేణి నిర్వాసిత మరియు ప్రభావిత, సమీప గ్రామాలకు చెందిన తమకు వృత్తి నైపుణ్యత ప్రామాణికంగా ఉపాధి కల్పించిన సంధ్యా కన్‌స్ట్రక్షన్స్ ఎండి గుండా రాజేషంకి, సింగరేణి యాజమాన్యానికి,

ఉపాధి కల్పనలో చొరవ చూపిన మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా ,ఏ మంగీలాల్ స్థానికులు గౌస్ పాషా కి ఈ సందర్భంగా కాంటాక్ట్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు, పనిలో అంకితభావం విధి నిర్వహణలో రక్షణ సూత్రాలు తప్పక పాటించాలని నాయకులు సూచించారు.త్వరలోనే నూతన కమిటీని ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికులు ఎన్ శ్రీనివాసరావు, కే నాగరాజు, బి నిఖిల్ సంతోష్ కుమార్, జి అంజయ్య ,కే బాలకృష్ణ, కె వెంకటేశ్వరరావు ,ఎం శివ, జి నవీన్, టి మురళి, ఎం వెంకటేశ్వరరావు, ఎం మధు, కే కిషోర్, ఎన్ భవాని ప్రసాద్ ,ఎన్ వెంకట కిషోర్ బి ప్రశాంత్, కే గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

సహృదయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

బూర్గంపహాడ్, అక్టోబర్ 30(విజయం న్యూస్): బూర్గంపహాడ్ మండలం నాగినేని ప్రోలు గ్రామానికి చెందిన కొత్తపల్లి అలివేలు ఇల్లు గత 4 రోజుల క్రితం అగ్నిప్రమాదంలో కాలిపోవడంతో ఆదివారం మన సహృదయ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 4000 రూపాయిల విలువ గల నిత్యావసర సరుకులు బియ్యం కూరగాయలు ఆ కుటుంబానికి తక్షణ సహాయం క్రింద అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు సంస్థ ఫౌండేషన్ ఫౌండర్ సునీత.

అత్యాచారయత్నానికి గురైన కూతురికి

న్యాయం జరగడం లేదని తల్లి ఆత్మహత్య

పోలీసులను ఆశ్రయించిన పట్టించుకోలేదని స్టేషన్ ఎదుట ధర్నా

అన్నపురెడ్డిపల్లి మండలం తాటి బుచ్చన్న గూడెంలో తీవ్ర విషాదం

అశ్వారావుపేట, అక్టోబర్ 30(విజయం న్యూస్): అన్నపురెడ్డిపల్లి మండలం తాటి బుచ్చన్న గూడెం గ్రామానికి చెందిన వివాహిత తన కూతురు విషయంలో న్యాయం జరగడం లేదంటూ మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తాటి బుచ్చన్న గూడెంలో ఓ మైనర్ బాలికపై మర్రిగూడెం గ్రామానికి చెందిన వీరరాఘవులనే అనే వ్యక్తి అత్యాచారయత్నం చేశాడంటూ బాధిత బాలిక తల్లి వారం రోజుల క్రితం పోలీసులను ఆశ్రయించింది. అయితే గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించుకుని సమస్యను పరిష్కరించుకోవాలని అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ లక్ష్మి సూచించారు. గ్రామ పెద్దల

పంచాయతీ పై అసంతృప్తి.. పోలీసులు చర్యలు తీసుకోవడం లేదన్న మనస్థాపంతో బాలిక తల్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తూ మృతురాలి బంధువులు అన్నపరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన నిందితుడిని స్టేషన్‌కు పిలిపించకుండా.. పోలీసులు వ్యవహరించిన తీరుతోనే మనస్థాపం చెంది బాలిక తల్లి ఆత్మహత్య చేసుకుందని.. ఇందుకు కారణమైన ఎస్సై విజయను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత కుమార్ అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అయితే పెళ్లి కావాల్సిన మైనరు బాలిక భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో పెద్దల సమక్షంలో పంచాయతీకి చేసుకోవాలని సూచించినట్లుగా ఎస్సై విజయ తన వివరణగా చెప్తున్నట్లు తెలుస్తున్నది. ఆదివారం ఉదయం బాలిక తల్లి ఆత్మహత్య నేపథ్యంలో లైంగిక దాడి నిందితుడు అతని కుటుంబ సభ్యులను హుటాహుటిన అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు.

కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పంపిణీ చేసిన వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్

వైరా అక్టోబర్ 30 (విజయం న్యూస్): వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు వైరా పట్టణం వైరా రూరల్ మరియు కొణిజర్ల మండలాలకు సంబంధించినటువంటి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు మొత్తం 15 వాటి విలువ 15,01,740 మరియ సిఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం 28 వాటి విలువ 6,79,100 . కొనిజర్ల మండల తాసిల్దార్ సైదులు మరియు వైరా మండల డిప్యూటీ తాసిల్దార్ రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ మొత్తాన్ని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో దూర దృష్టితో ఆలోచించి ఆడపడుచులు ఇబ్బంది పడకూడదని, ఆపదలో ఉన్నవాళ్లు ఆసుపత్రుల పాలై ఇబ్బంది పడుతున్నప్పుడు వారికి ఎంతో కొంత చేదోడుగా ఉండాలని యొక్క సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ కొనియాడారు. వారి యొక్క మార్గదర్శకంలో రాబోయే రోజులలో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని అదేవిధంగా నియోజకవర్గాన్ని కూడా రాబోయే రోజులలో ఇంకా అభివృద్ధి చేస్తానని ప్రియతమ ఎమ్మెల్యే తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ వైరా మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం మునిసిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు

వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు కొనిజర్ల ఎంపీపీ గోసు సొసైటీ చైర్మన్ %ంఎ% రహీం స్థానిక కౌన్సిలర్స్ కర్నాటి నందిని దారెల్లి పవిత్ర కుమారి జిల్లా నాయకులు దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్ పోట్ల శ్రీనివాసరావు మచ్చా బుజ్జి కోఆప్షన్ సభ్యులు షేక్ బీబ సాహెబ్ అప్పం సర్పంచి పరికపల్లి శ్రీనివాసరావు తనికెళ్ల ఎంపీటీసీ గుండ్ల కోటేష్ దేవాలయ చైర్మన్ మోరంపూడి బాబు కొనిజర్ల మండల నాయకులు దొడ్డపిని రామారావు, పాసంగలపాటి శ్రీను గుర్రం వెంకటేశ్వరరావు సర్పంచులు ప్రకాష్ పుణ్యపురం

మదు వైరా మండల ఎంపీపీ వేల్పుల పావని జడ్పీ కోఆప్షన్ షేక్ లాల్ మొహమ్మద్ వైరా పట్టణ రూరల్ మరియు కొణిజర్ల మండల అధ్యక్షులు దార్న రాజశేఖర్ బాణాల వెంకటేశ్వరరావు వై చిరంజీవి సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి చాపల సురేష్ వైరా నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చల్లా సతీష్ వైరా మండల యువజన విభాగం అధ్యక్షులు నాగరాజు వైరా పట్టణ నాయకులు మోటపోతుల సురేష్ ఎదునూరి శ్రీను కర్నాటి హనుమంతరావు బిక్యా పెద్దమొనగాల సర్పంచ్ గద్దె మల్లికార్జున్ రావ్ను వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైరా మండల డిప్యూటీ తాసిల్దార్ ఎం రాము వాసు ముత్తయ్య దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.